keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం, జూన్ 01, 2023 పేజీలు : 08

## దశాబ్ది ఉత్సవాలకు

# ముఖ్య అతిథిగా రేగా

### జూన్ 2న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్**

**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**



జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు గ్రామ, మండల, డివిజన్, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు నిండి 10వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వేడుకలు ఘనంగా అంగ రంగ వైభవంగా జరపాలని చెప్పారు. ఐడిఓసి కార్యాలయం వెలుపల ఉన్న కార్యాలయాల అధికారులు 2వ తేదీ ఉదయం 8.30 గంటలకు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రగతి మైదానంలో అమర వీరులకు నివాళులర్పించు కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లను విద్యుద్దీకరణ చేయాలని ఆయన పేర్కొన్నారు.



## అంబరాన్ని తాకేలా

# దశాబ్ది ఉత్సవాలు

- **పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి**
- **యంపి. పి బాదావత్ శాంతి**

**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**

అంబరాన్ని తాకేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని, ప్రతి ఒక్క పల్లెలో పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరుపుకోవాలని చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి అన్నారు. చుంచుపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేశారు. జూన్ 2 తేదీ నుండి 22 తేదీల వరకు 21 రోజుల పాటు జరిగే రోజు వారి కార్యక్రమములను వివరించి శాఖల వారిగా భాధ్యతలను ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఎం.పి.పి. బాదావత్ శాంతి అధ్యక్షతన నిర్వహించగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి మేరుగు విద్యాలత,



జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో మంద మంగమ్మ, సహకార సంఘం కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, యంపి.ఓ. గుంటి సత్యనారాయణ, పిఆర్ ఏఈ జే.నాగేందర్, కోఆప్షన్ నెంబర్ ఆరిఫ్ కైరుల్లా, చుంచుపల్లి మండల ఎంపీటీసీలు, సర్పంచులు, 18 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓ మమత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎంత మంచి మనసో...

### గ్రంథాలయానికి విశ్రాంత ఉద్యోగుల వితరణ

**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని స్థానిక గ్రంథాలయానికి విద్యానగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు(విశ్రాంత ఉద్యోగులు) వితరణను అందజేశారు. ఈ మేరకు బుధవారం గ్రంథాలయానికి చేరుకున్న వారు రూ. పది వేల విలువగల కుర్చీలు, పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా దిండిగల మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యుల సేవా కార్యక్రమాలు కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా సీనియర్ సిటిజన్స్ సేవలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2014 నుండి స్వచ్ఛభారత్, హరితహారం, మెడికల్





క్యాంపులు, ఆశ్రమాలకు వితరణ, గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందించామని, రాష్ట్ర ప్రభుత్వంచే రెండు సార్లు అవార్డులు పొందామన్నారు.

**ఘనంగా షష్టిపూర్తి వేడుకలు..**

గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలు డి.వరలక్ష్మి షష్టిపూర్తి వేడుక గ్రంథాలయంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ దిండిగల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 61వ ఏట అడుగుపెట్టిన వరలక్ష్మికి అందరూ షష్టిపూర్తి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సురేష్ కుమార్, బి.కేశవరావు, ధర్మారావు, విజయ మోహన్, కామేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, మైనేని నాగేశ్వర రావు, శివరామకృష్ణ, గురుమూర్తి, కొండా రాములు, గ్రంథాలయ కార్యదర్శి కె.కరుణ కుమారి, ఆఫీస్ సిబ్బంది ఎం నవీన్ కుమార్, లైబ్రేరియన్లు వరలక్ష్మి, మణి మృదుల సిబ్బంది,పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలోనే సర్దుబాటు చేయాలి

- **జీ.కే ఓ.సి.పిలో ఉన్న కార్మికులను మణుగూరు పంపొద్దు**
- **కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!**

**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**



జీ.కే ఓ.సి.పి, మూతపడుతున్న కారణంగా డిప్యూటేషన్ పై జె.వి.ఆర్, ఓ.సి.పి నందు ఇప్పటివరకు అడ్జస్ట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూనే, మేనేజ్మెంట్ యూనియన్ అగ్రిమెంట్ ప్రకారం కార్మికులందరినీ ఏరియా యందు సర్దుబాటు చేసే విధంగా చూడాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌ను నాయకులతో కలిసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరిలో భయాందోళనలు ఉన్నాయని, ఈ మధ్య జీ.కే ఓ.సి.పి, నుండి మణుగూరు పంపించడానికి నోటీసు వేశారని, జీ.కే ఓ.సి.పి, ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతలో జీ.కే ఓ.సి.పి,కు ఇచ్చిన టార్గెట్‌ను కొత్తగూడెం ఏరియాను ముందు వరుసలో ఉండేటట్టు దోహదపడ్డారని, జీ.కే ఓ.సి, వాటర్‌తో నిండినప్పుడు ఏ డిసిగ్నేషన్ చూడకుండా ప్రతి ఒక్క కార్మికుడు పని చేయడం జరిగిందన్నారు. అలాగే కరోనా టైంలో ఐ.ఆర్, రిలేషన్ ఏ ఇబ్బంది లేకుండా మైంటైన్ చేయడం జరిగిందని, కావున గతంలో టిబిజికేఎస్ యూనియన్‌కు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగుల మనోభావాలకు విలువనిస్తూ నైపుణ్యం గల కార్మికులను ఎక్కడికి పోకుండా ఇక్కడే ఉండే విధంగా సర్దుబాటు చేస్తూ వీ.కే ఓ.సి.పి,పర్మిషన్ వచ్చిన తర్వాత ఇక్కడి వారందరినీ ఇక్కడే సర్దుబాటు చేసే విధంగా, ప్రస్తుతం ఉన్న కార్మిక వర్గాన్ని మణుగూరు కాకుండా సత్తుపల్లిలోనే సర్దుబాటు చేయాల్సిందిగా కార్మికులు కార్మిక కుటుంబాలు ఆందోళన చెందకుండా ప్రతి కార్మికుని కొత్తగూడెం ఏరియాలోనె సర్దుబాటు చేస్తారని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు.




# అదిరేలా ఆహ్వానం..

- వినూత్నంగా కొల్లు పద్మ మనవడు కొల్లు కియాన్ష్ మొదటి బర్త్ డే
- 55 భాషల్లో మొదటి పుట్టిన రోజు వేడుకలకు ఫ్లెక్సీ ఏర్పాటు
- చూపరులను ఆకట్టుకుంటున్న వెరైటీ ఫ్లెక్సీ..



**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**

కొల్లు పద్మ ఈ పేరు తెలియని వారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎవ్వరూలేరు అంటే అతిశయోక్తి కాదు. మూడు సార్లు వరుసగా శ్రీ నగర్ పంచాయతీ నుండి ఎంపీటీసీగా గెలిచి హ్యాట్రిక్ ఎంపీటీసీగా రికార్డు నెలకొల్పారు. అంతే కాదు తన తోటి ఎంపీటీసీల సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి వినిపించేందుకు ఒక ప్రశ్నించే గొంతుకగా నిలబడి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలిగా సేవలు అందిస్తున్నారు. అంతేకాదు బీసీల హక్కుల సాధనకు వారికి దక్కాల్సిన నిధులు.. రిజర్వేషన్లపై తనదైన శైలిలో కృషి చేస్తూ.. జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా నిరంతరం శ్రమిస్తున్నారు. అయితే ఆమె ఏ పని చేసినా.. ఎంతో ప్రత్యేక సంతరించుకుంటుది అనడంలో అతిశయోక్తి లేదు. ఎంతో వైవిధ్యంగా, వినూత్నంగా ఏకంగా 55 భాషలలో కొల్లు పద్మ మనవడు కొల్లు కియాన్ష్కి మొదటి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ చేపించిన ఫ్లెక్సీ కొత్తగూడెంలో చూపరులను కట్టిపడేస్తుంది. ఈ ఫ్లెక్సీని చూసిన ప్రతీవారు అలాగే నిలబడి తీక్షణంగా చూస్తూ, ఇలాంటి వినూత్న ఆలోచన చేసిన కొల్లు వారి కుటుంబాన్ని అభినందిస్తున్నారు. మొదటి పుట్టిన రోజు జరుపుకుంటున్న కొల్లు పద్మ మనవడు అయిన కొల్లు కియాన్ష్కి లక్ష్మీదేవిపల్లి మండల ప్రజలు, శ్రీనగర్ ప్రాంత వాసులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు శుభాకాంక్షలు తెలిపారు.

# 'టీసీఈఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్-23'

**హైదరాబాద్, మే31(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలోని అతిపెద్ద రీజినల్ ఈవెంట్స్ అసోసియేషన్లలో ఒకట్కెన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) – టీసీఈఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్ 2023 పేరుతో – ప్రతిష్టాత్మకమైన సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ అంతర్జాతీయ సదస్సును మరియు టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంను నిర్వహిస్తున్నది, తెలంగాణ టూరిజం మద్దతు ఇస్తున్న ఈ కార్యక్రమాన్ని 2023 జూల్కె 24 మరియు 25 వ తేదీలలో హైదరాబాద్లోని హెచ్ఐసిసి హైటెక్స్లో అట్టహాసంగా నిర్వహిస్తున్నది. ఈరోజు బేగంపేటలోని ది ప్లాజాలో కన్నుల పండుగగా జరిగిన వేడుకలో జాతీయ మరియు అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల అతిపెద్ద సమ్మేళనం వెబ్సైట్ను టీసీఈఐ,



ప్రెసిడెంట్, బలరామ్ బాబు అధికారికంగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐడబ్ల్యుపిసి, కన్వీనర్ మరియు టీఈఎమ్ఎ, ప్రెసిడెంట్ అయిన శ్రవణ్ మాదిరాజు. వెడ్డింగ్ ప్లానర్ల సభ్యులు.

# హెల్త్ డైరెక్టర్కు ఘన సత్కారం

## ఘనంగా సన్మానించిన డా.జీఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు

**శామ్, మే31(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ డైరెక్టర్గా ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని, ఎందరికో ఆదర్శంగా నిలిచిన సందర్భంగా డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.శ్రీనివాసరావు గడలకి శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పూల బోకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు జోగారావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కరోనాతో ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ రాష్ట్రంలో నేను మీకు అండగా ఉన్నాను అని భరోసా ఇచ్చి, రాష్ట్ర ప్రజలందరికి మనో ధైర్యాన్ని నింపి,



కరోనాను పూర్తిగా కట్టడి చేసినారని గుర్తు



చేశారు. మనందరి ఆదర్శ ప్రాయులు, ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతూ,ప్రేమ, ఆప్యాయతలు మనందరికీ పంచుతూ... వేల మందికి విద్యా,వైద్యం,ఉపాధి వంటి ఉచిత సేవా కార్యక్రమాలు కల్పిస్తున్న స్టేట్ హెల్త్ డైరెక్టర్ డా. గడల శ్రీనివాసరావు గారు ఆయు,ఆరోగ్యాలతో క్షేమంగా ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు మరియు ట్రస్ట్ సభ్యులు బండారి. నరసింహారావు, దొంతబోయిన. నరసింహారావు, కె.శ్రీనివాస్, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ నగర రహదారులపై దూసుకుపోనున్న

# అత్యాధునిక మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో

**హైదరాబాద్, మే31(కెరటం ప్రతినిధి)**

మోంట్రా ఎలక్ట్రిక్ హైదరాబాద్లో తన షోరూమ్ను ప్రారంభించింది మరియు ప్రపంచ స్థాయి 3 ఎస్ (సేల్స్, సర్వీస్, స్పేర్స్) సౌకర్యాలతో కూడిన వర్క్షాప్ను హైదరాబాద్ బోయినపల్లిలోని గ్రీన్హబ్ ఆటోమోటివ్స్లో తెలంగాణ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లా రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా టీఐ క్లీన్ మొబిలిటీ – సీఈఓ, సుశాంత్ జెనా, పార్ట్నర్లు శ్రీకాంత్ ఎల్లూరు, తేజ పవన్ కుమార్, కిరణ్ కుమార్ గంజి, విద్యాధర్ బిఎం, పాత లక్ష్మణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మురుగప్ప గ్రూప్ వారసత్వం నుండి ఎలక్ట్రిక్ త్రీ వీలర్ మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో, హైదరాబాద్, తెలంగాణ మార్కెట్లను తాకింది.. టెస్ట్ రైడ్లు/డెలివరీలకు అందుబాటులో ఉంచింది. ఏ ఇతర ఆటో కంటే కూడా అత్యంత విభిన్నమైన ఆకర్షణీయ డిజ్కెన్తో, పరిశ్రమలోనే అత్యధిక సర్టిఫైడ్ పరిధి ఒక్క సింగల్ ఛార్జ్తోనే 197 కి.మీ. (టిపికల్ రేంజ్ 160 కి.మీ.) శక్తివంతమైన మోటారుతో, సూపర్ ఆటో ఇప్పటికే పరిశ్రమలో సంచలనాలను సృష్టించింది. హైదరాబాద్లోని గ్రీన్హబ్ ఆటోమోటివ్స్, 71, సౌజన్య కాలనీ, హెచ్పి పెట్రోల్ పంప్ ఎదురుగా, న్యూ బోయిన్పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ–500011 చిరునామాలో డీలర్ షిప్‌ను కస్టమర్లు నేరుగా సందర్శించ వచ్చు లేదా కంపెనీ వెబ్సైట్లో టెస్ట్ రైడ్ బుక్ చేసుకోవచ్చు

ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. గ్రీన్హబ్ ఆటోమోటివ్స్ ప్రఖ్యాత టీఐ క్లీన్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ నుండి మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటోను బోయినపల్లి



కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఆటోలు బ్యాటరీలతో నడిచేలా రూపొందించబడ్డాయి. వీటికి విపరీతమైన డిమాండ్ ఉంది. కోరమాండల్ గ్రూప్ మొదటిసారిగా కాలుష్య రహిత ఆటోలను పరిచయం చేస్తున్నది. వీటికి డీజిల్ లేదా పెట్రోల్ వంటి శిలాజ ఇంధనాలు అవసరం లేదు. విద్యుత్ బ్యాటరీలతో నడుస్తాయి. ఇవి అత్యాధునిక ప్రత్యేకతలను కలిగివున్నాయి, ఇవి విశాలంగా ఉండడంతో డ్రైవర్లు. ప్రయాణీకులకు పూర్తి సౌకర్యాన్ని అందిస్తాయి."

శ్రీ సుశాంత్ జెనా, సీఈఓ, మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరానికి మా ఉత్పత్తిని తీసుకు వస్తున్నందుకు, నగర ప్రయాణంలో స్వచ్ఛమైన పర్యవరణహిత రవాణాను ప్రవేశపెడుతున్నందుకు మేము సంతోషిస్తున్నాము. సూపర్ ఆటో ఆవిష్కరణలతో నిండి వుంది మరియు మార్కెట్ను పునర్నిర్వచించగలదని మేము ఖచ్చితంగా భావిస్తున్నాము. ఇంధనం మరియు నిర్వహణలో పొదుపుతో పాటు వినియోగదారులు తమ పెట్టుబడిపై అధిక రాబడిని పొందవచ్చు. మార్కెట్కి తీసుకువచ్చే వాటిలో నాణ్యతకు మా కంపెనీ ప్రసిద్ధి చెందింది మరియు అదే సూత్రం సూపర్ ఆటోకు కూడా వర్తిస్తుంది. మేము పరిశ్రమలో అత్యుత్తమ సేవను విడిభాగాలను అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు సూపర్ ఆటోను కొనుగోలు చేసినందుకు ఆనందిస్తారు. తెలంగాణ మాకు చాలా కీలకమైన మార్కెట్. రాష్ట్రం ఎలక్ట్రిక్ రవాణాను చురుకుగా ప్రోత్సహిస్తున్నది మరియు అందుకోసం బలమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నది. రవాణ రంగంలో సమూల మార్పులను తీసుకురానున్న ఈ ప్రయాణంలో భాగమైనందుకు గ్రీన్హబ్ ఆటోమోటివ్కు అభినందనలు."

మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో 60 ఎన్ఎమ్ ఇండస్ట్రీ బెస్ట్ పీక్ టార్క్తో, 55 కెఎమ్పిహెచ్ గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. వాహనాన్ని మరింత మెరుగ్గా నడపడం కోసం పార్క్ అసిస్ట్ మోడ్తో పాటు తక్కువ ఖర్చు కోసం మల్టీ డ్రైవ్ మోడ్లను కలిగి ఉంది. సౌకర్యవంతమైన ప్రీమియం డ్యూయల్ టోన్ సీటింగ్, సామాను కోసం విశాలమైన బూట్ స్పేస్ కలిగివుంది.